నేటి దినపత్రిక సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి.. www.suryaa.com

EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

4PM www.suryaa.com


గురువారం 05 డిసెంబర్ 2024

పేజీలు: 02


# పుష్ప 2 - ది రూల్ రివ్యూ

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మిక మందన్నా హీరోయిన్ గా దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన అవైటెడ్ పాన్ ఇండియా సీక్వెల్ సినిమానే "పుష్ప 2 ది రూల్". మరి ఈ భారీ చిత్రం ఆ అంచనాలు అన్నీ అందుకుందో లేదో ఇపుడు సమీక్షలో పరిశీలిద్దాం. ఇక కథ లోకి వస్తే.. పార్ట్ 1 కి కొనసాగింపు గానే పుష్ప రాజ్(అల్లు అర్జున్) ఎర్ర చందనం సిండికేట్ లో రారాజుగా తన భార్య శ్రీవల్లి(రష్మిక మందన్నా) మాట కోసం ఎంత దూరం అయినా వెళ్లగలిగేలా మారుతాడు. ఇంకో పక్క తన కుటుంబం నుంచి గుర్తింపు కోసం కూడా ఎన్నో అవమానాలు పడినప్పటికీ ఎదురు చూస్తుంటాడు. ఈ క్రమంలో శ్రీవల్లి అడిగిన ఒక చిన్న మాట కోసం తాను ఎంత వరకు వెళ్లి రాజకీయాలు ఎలా శాసించాడు. మరోపక్క పుష్ప ని ఎలాగైనా పట్టుకోవాలని చూస్తున్న భన్వర్ సింగ్ షేకావత్(ఫహాద్ ఫాజిల్) ఏం చేస్తాడు? పుష్ప కి తను కోరుకున్న ఇంటి పేరు తన అన్న మోహన్(అజయ్) నుంచి ఇప్పటికి అయినా తెచ్చుకోగలిగాడా ఈ క్రమంలో పుష్ప జర్నీ ఎలా సాగింది అనేవి తెలియాలి అంటే ఈ చిత్రాన్ని వెండితెరపై చూడాల్సిందే. ఎన్నో అంచనాలు నడుమ వచ్చిన ఈ సాలిడ్ సీక్వెల్ ఆ అంచనాలు రీచ్ అయ్యే మాసివ్ సీక్వెన్స్ లతో దుమ్ము లేపే హై మూమెంట్స్ తో నిండి ఉందని చెప్పాలి. సినిమా ఆరంభం నుంచే సుకుమార్ తన మార్క్ డిటెయిలింగ్ అండ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రెజెన్స్ లతో కన్నుల పండుగలా మంచి అడ్రినలిన్ రష్ ఇచ్చే సన్నివేశాలతో నింపేశారు. ముఖ్యంగా పుష్ప రోల్ ని మరింత స్ట్రాంగ్ గా చూపించే సన్నివేశాలు అయితే మాస్ ఆడియెన్స్ కి ఫుల్ గా ఎక్కేస్తాయి అని చెప్పడంలో డౌట్ లేదు. బన్నీ పై ఒకో సీన్ ఎలివేషన్ నెక్స్ట్ లెవెల్లో సినిమాలో పేలాయి. ఇలా సుకుమార్ సాలిడ్ స్క్రీన్ ప్లే ని ప్రెజెంట్ చేసి బన్నీ ఫ్యాన్స్ కి ఇలాంటి ఒక హీరో పాత్రని ఇష్టపడేవారు బాగా ఎంజాయ్ చేస్తారు. అలాగే ఇవి కాకుండా సినిమాలో ఎమోషన్స్ కూడా బాగున్నాయి. ఇక ముఖ్యంగా సినిమాలో ఆయువు పట్టు ఏదన్నా ఉంది అంటే అది సెకండాఫ్ అని చెప్పాలి. అప్పుడు వరకు చూసిన ఫస్టాఫ్ బాగానే ఉంటుంది కానీ సెకండాఫ్ లో ఇచ్చే హై సీన్స్ మాత్రం ఊహించని రీతిలో ఉంటాయి. ఫస్టాఫ్ అంతా సుకుమార్ కనిపిస్తే సెకండాఫ్ మొత్తం బన్నీ కనిపిస్తాడు. నిజానికి తను సుకుమార్ డైరెక్షన్ నే డామినేట్ చేసాడని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఆ జాతర సీన్ లో అల్లు అర్జున్ పెర్ఫామెన్స్ అయితే నభూతో న భవిష్యత్ అనే స్థాయిలో ఉంటుంది. ఆ ఎపిసోడ్ మొత్తంలో అల్లు అర్జున్ తన నట విశ్వరూపాన్ని చూపించి అత్యద్భుతంగా రక్తి కట్టించాడు. అలాగే ప్రీ క్లైమాక్స్ లో రప్ప రప్పా యాక్షన్ బ్లాక్ కూడా సాలిడ్ ట్రీట్ ఇస్తుంది. ఇందులో కూడా అల్లు అర్జున్ తన విశ్వరూపం చూపించాడు. అలాగే తన యాక్షన్ బ్లాక్ లు మ్యానరిజంలు అయితే తనలోని పర్ఫెక్ట్ నటుడుని చూపిస్తాయి. ఇంకా జాతర సీన్ లో రష్మిక పై సీన్ విజిల్ కొట్టిస్తుంది. ఇంకా నటుడు ఫహాద్ ఫాజిల్ తన ఎంట్రీ సీన్ నుంచి పలు సన్నివేశాలు అందులో తన నటన తన వెర్సటాలిటీ చూపిస్తాయి. ఇక వీరితో పాటుగా సినిమాలో ఉన్న ప్రధాన నటీనటులు వారిపై ఫస్ట్ పార్ట్ కి రెండో పార్ట్ కి కొనసాగింపుగా తీసుకున్న జాగ్రత్తలు, కొత్తరకం స్మగ్లింగ్ ఐడియాలు ఇంప్రెస్ చేస్తాయి. ఇంకా ఐటమ్ సాంగ్ లో కనిపించిన శ్రీలీల ఫుల్ సాంగ్ లో దుమ్ము లేపేసింది. యువ నటుడు తారక్ పొన్నప్ప క్రేజీ రోల్ లో మ్యాడ్ పెర్ఫామెన్స్ అందించాడు, ఇంకా క్లైమాక్స్ లో పుష్ప రోల్ కి ఒక ఎమోషనల్ ముగింపు బాగుంది. ఈ చిత్రంలో మెయిన్ గా ఒక బలమైన ఘర్షణ పెద్దగా ఉన్నట్టు అనిపించదు. బన్నీ రోల్ ని హైలైట్ చేయడానికి పలు ఎపిసోడ్స్ ఉన్నట్టు ఉంటాయి తప్పితే ఒక సరైన లైన్ లో కథ సాగినట్టు అనిపించదు. మెయిన్ గా కొన్ని సీన్స్ తో మాత్రమే అక్కడక్కడా సాలిడ్ హై ఇచ్చే మూమెంట్స్ తో మాత్రమే సాగుతున్నట్టు అనిపిస్తుంది. ఇంకా సినిమాలో ఫహాద్ ఫాజిల్ రోల్ మాత్రం డిజప్పాయింట్ చేస్తుంది. తనపై ఒక క్రేజీ ఇంట్రడక్షన్ నుంచి తన రోల్ కామెడీగా మారిపోయింది అనే భావన ఆడియెన్స్ లో కలుగక మానదు. ఇంకా సెకండాఫ్ లో తన ప్రెజెన్స్ చాలా వరకు మాయం అయ్యిపోయింది. వీటితో పాటుగా సినిమా మొదలుకి, ఎండింగ్ కి పర్ఫెక్ట్ ముగింపు దర్శకుడు ఇచ్చి ఉంటే బాగుండేది. అసలు పార్ట్ 3 అనే లీడ్ కి అంత ఎగ్జైటింగ్ గానే ఏది అనిపించదు. ఇది మాత్రం చాలా చప్పగా అనిపిస్తుంది. సినిమాలో నిర్మాణ విలువలు బాగున్నాయి. సినిమా నేపథ్యానికి తగ్గట్టుగా అవసరం అయ్యిన చోట అంతా ఆ గ్రాండియర్ ఖర్చు కనిపిస్తుంది. ఇక వీటితో పాటుగా సినిమాలో ఆ వింటేజ్ బ్యాక్ డ్రాప్ డీటెయిల్స్ గాని జాగ్రత్తలు కానీ బాగున్నాయి. ఇంకా సినిమాలో యాక్షన్ బ్లాక్ లు అదిరిపోయాయి. అల్లు అర్జున్ ని ఎలా కావాలంటే అలా వాడుకున్నారు. అందులో బన్నీ తన మార్క్ గెస్చర్స్, మ్యానరిజంలో వాటికి మరింత స్టైలిష్ నెస్ తీస్కుకొచ్చాడు. దేవిశ్రీప్రసాద్ ప్రసాద్ సాలిడ్ మ్యూజిక్ థియేటర్లులో ఇంకా బాగుంది. అలాగే జాతర సాంగ్ స్పెషల్ అట్రాక్షన్. నేపథ్య సంగీతాలు కూడా బాగున్నాయి. ఇక దర్శకుడు సుకుమార్ విషయానికి వస్తే.. పైన ప్లస్ పాయింట్స్ లో చెప్పినట్టు తన మార్క్ డీటైలింగ్ గాని అల్లు అర్జున్ సహా ఇతర పాత్రలని ఆవిష్కరించిన విధానం ముఖ్యంగా ఎమోషన్స్ ని వాటికి జస్టిఫికేషన్ ఇచ్చి సాలిడ్ ఎంటర్టైన్మెంట్ ని తను అందిస్తారు. అయితే కథలో మరీ అంత బలమైన పాయింట్ ఉన్నట్టు అనిపించదు, ముగింపు కూడా ఇంకా బెటర్ గా ఇచ్చి ఉంటే బాగుణ్ణు కానీ ఉన్నంతలో మాత్రం అదరగొట్టేసారు. ఇక మొత్తంగా చూసినట్టు అయితే ఈ "పుష్ప 2 ది రూల్" టైటిల్ కి తగ్గట్టు గానే ఒక ఫుల్ పైసా వసూల్ ఎంటర్టైనర్ అని చెప్పొచ్చు. బాక్సాఫీస్ లెక్కలు ఎక్కడ ఆగుతాయో కానీ సినిమా మాత్రం అంచనాలు రీచ్ అయ్యే విధంగా మాంచి ట్రీట్ ఇస్తుంది. కొన్ని బలహీనతలు ఉన్నాయి

కానీ అల్లు అర్జున్ పీక్ పెర్ఫామెన్స్ తనపై ఎలివేషన్స్, తనపై ఎమోషన్స్ ప్రతీ ఒక్కటీ డెఫినెట్ గా ఆడియెన్స్ తో ఎగ్జైట్ అయ్యేలా చేస్తాయి, నవ్విస్తాయి, ఎమోషనల్ అయ్యేలా కూడా చేస్తాయి. ఈ విషయంలో దర్శకుడు సుకుమార్ సూపర్ సక్సెస్ అయ్యారు. వీటితో పుష్ప పార్ట్ 2 వరకు ఆడియెన్స్ కి అసలు నిడివితో సంబంధమే లేకుండా మళ్లీ మాసివ్ ట్రీట్ ని అంతకు మించే అందిస్తుంది. సో థియేటర్స్ లో ఎంజాయ్ చెయ్యండి.






## మానవ తప్పిదం.. మనుగడకు ప్రమాదం.!

జీవ మనుగడకు నేలే ప్రధానం. ఆహారం, ఆవాసం అందించేది ఆ నేలతల్లే. మానవ తప్పిదాల వల్ల నేడు అది తీవ్ర క్షీణతకు గురవుతోంది. కృత్రిమ రసాయనాలు, పారిశ్రామిక వ్యర్థాలతో సారం కోల్పోతోంది. వీటివల్ల ఇప్పటికే భారత్‌లో 8కోట్ల హెక్టార్లు నిస్సారమవగా, ప్రపంచవ్యాప్తంగా 30శాతం పంటభూములు క్షీణించాయి. అభివృద్ధి పేరిట చేస్తున్న స్వార్థపూరిత చర్యలను వీడితేనే పుడమితల్లిని కాపాడుకోగలం.
నేడు అంతర్జాతీయ మృత్తికా దినోత్సవం.



## పుష్ప-2 ఆల్ ఇండియా ఇండస్ట్రీ హిట్: ఆర్జీవీ

పుష్ప-2 విజయం సాధించిందని చెబుతూ డైరెక్టర్ ఆర్జీవీ శుభాకాంక్షలు తెలిపారు. 'ఆల్ ఇండియా ఇండస్ట్రీ హిట్ ఇచ్చిన అల్లు అర్జున్, మూవీ టీమ్‌కు కంగ్రాట్స్. అల్లు ఇప్పుడు మెగా మెగా మెగా మెగా' అని రాసుకొచ్చారు. 'మెగా' కంటే అల్లు ఎన్నో రెట్లు ఎక్కువని ఇటీవల ఆయన ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. టికెట్ ధరల పెంపునూ సమర్థించారు.



## జూడాలకు 15 శాతం గౌరవ వేతనాలు పెంపు

జూనియర్ వైద్యులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వారి గౌరవ వేతనాలను 15 శాతం పెంచుతూ వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వులిచ్చారు. పెంచిన జీతాలు ఈ ఏడాది జనవరి నుంచి వర్తిస్తాయని పేర్కొన్నారు. రెసిడెంట్ స్పెషలిస్టులకు ₹70వేల నుంచి ₹80,500, రెసిడెంట్ డెంటిస్ట్‌లకు ₹65వేల నుంచి ₹74,750, రెసిడెంట్ సూపర్ స్పెషలిస్టులకు ₹85వేల నుంచి ₹97,750ల వరకు జీతాలు పెరిగాయి.



## విజయసాయిపై లుక్ ఔట్ సర్క్యులర్

వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై లుక్ ఔట్ సర్క్యులర్ జారీ అయింది. కాకినాడ సీ పోర్టును బలవంతంగా లాక్కోవడంపై కేవీ రావు ఫిర్యాదు మేరకు సీఐడీ కేసు నమోదు చేసింది. విజయసాయితో పాటు ఆయన అల్లుడు శరత్ చంద్రారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డిపై లుక్ ఔట్ సర్క్యులర్ జారీ చేశారు.

### హరీశ్‌రావును అరెస్టు చేయవద్దు..

## పోలీసులకు హైకోర్టు ఆదేశం

పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. అరెస్టు మినహా తదుపరి దర్యాప్తు చేపట్టవచ్చని స్పష్టం చేసింది. దర్యాప్తునకు సహకరించాలని హరీశ్‌రావుకు సూచించింది. హరీశ్‌పై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు జారీసింది. విచారణను వాయిదావేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న హరీశ్ రావును అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ సిద్దిపేట కాంగ్రెస్ ఇన్‌చార్జి చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో హరీశ్‌రావుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హైకోర్టులో హరీశ్‌రావు పిటిషన్ దాఖలు చేశారు. పంజాగుట్ట పీఎస్‌లో తనపై తప్పుడు కేసు నమోదు చేశారని అందులో పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు. నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌పై ముందుకు వెళ్లకుండా స్టే ఇవ్వాలని






కోర్టును కోరారు. ఈనేపథ్యంలో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది.

## ఓటీటీలో స్ట్రీమింగ్‌కి వచ్చేసిన మట్కా

టాలీవుడ్ మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా ప్రయోగాత్మ సినిమాలు చేస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. అలా తను చేసిన లేటెస్ట్ మరో ప్రయత్నమే "మట్కా". దర్శకుడు కరుణ కుమార్ తెరకెక్కించిన ఈ భారీ చిత్రం రీసెంట్ గానే రిలీజ్ కి వచ్చింది కానీ అనుకున్న రేంజ్ లో సక్సెస్ కాలేదు. ఇక థియేటర్స్ లో రన్ ని పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫైనల్ గా ఓటీటీ రిలీజ్ కి వచ్చేసింది. ప్రముఖ స్ట్రీమింగ్ యాప్ అమెజాన్ ప్రైమ్ వీడియో వారు సొంతం చేసుకున్న ఈ సినిమా నేటి నుంచి ఓటీటీలో పాన్ ఇండియా భాషల్లో వచ్చేసింది. ఇక ఈ సినిమాలో మీనాక్షి చౌదరి అలాగే నోరా ఫతేహి నటించగా జివి ప్రకాశం సంగీతం అందించారు. అలాగే వైరా ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.



నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4PM



## ఓటీటీలోకి వచ్చేసిన అమరన్

కోలీవుడ్ హీరో శివకార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటించిన 'అమరన్' మూవీ ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో ఈ మూవీ స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగుతోపాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ప్రసారమవుతోంది. కాగా రాజ్ కుమార్ పెరియసామి తెరకెక్కించిన ఈ మూవీ అక్టోబర్ 31న విడుదలైంది. బాక్సాఫీస్ వద్ద రూ.330 కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టినట్లు టాక్.

## రైల్వే ప్రయాణికులకు గూడ్ న్యూస్


ఇకపై ఎక్స్‌ప్రెస్, సూపర్ ఫాస్ట్ రైళ్లలో 4 జనరల్ బోగీలు జత చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. లేటెస్ట్ టెక్నాలజీతో కూడిన LHB కోచ్‌లు వీటికి అనుసంధానం చేస్తున్నట్లు వెల్లడించింది. ఒక్కో బోగీలో వంద మంది ప్రయాణించవచ్చని పేర్కొంది. మొత్తం 370 రైళ్లలో వీటిని అందుబాటులోకి తెస్తున్నామని, లక్ష మంది అదనంగా ప్రయాణించవచ్చని వివరించింది. వీటిల్లో ప్రమాదాలు జరిగినా తక్కువ నష్టం కలుగుతుందని పేర్కొంది.



## కోహ్లీ ఫిట్‌నెస్ సీక్రెట్ బయటపెట్టిన అనుష్క

స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్‌కి అధిక ప్రాధాన్యం ఇస్తాడన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రపంచంలోని ఫిట్టెస్ట్ క్రికెటర్ ఎవరు? అని అడిగితే.. కోహ్లీ అని ఎవరైనా ఠక్కున చెప్పేస్తారు. ఇందులో ఎలాంటి సందేహం లేదు. నిరంతరం కష్టపడుతూ తన శరీరాన్ని దృఢంగా ఉంచుకుంటాడు. ఆటతో పాటు ఫిట్‌నెస్‌తో విరాట్ కోట్లాది మంది అభిమానుల మనసు గెలిచాడు. ఫిట్‌నెస్‌లో భారత క్రికెట్ జట్టు సభ్యులందరూ విరాట్‌ను స్ఫూర్తిగా తీసుకుంటారు. వ్యాయామం, డైట్‌కు అంతలా ప్రాధాన్యమిస్తాడు ఈ స్టార్ బ్యాట్స్‌మెన్.అయితే, కోహ్లీ ఫిట్‌నెస్ వెనుక ఉన్న రహస్యాన్ని ఆయన సతీమణి, స్టార్ నటి అనుష్క శర్మ తాజాగా బయటపెట్టారు. కోహ్లీ మూడింటికే అధిక ప్రాధాన్యత ఇస్తారని చెప్పుకొచ్చారు. ఫిట్‌నెస్, ఆహారం విషయంలో క్రమశిక్షణతో ఉంటారని తెలిపారు. రోజూ ఉదయం లేవగానే కార్డియో వర్కవుట్స్ చేస్తారని వెల్లడించారు. తనతో క్రికెట్ కూడా ప్రాక్టీస్ చేస్తారని అనుష్క చెప్పుకొచ్చారు. ఇక ఆహారం విషయానికి వస్తే.. జంక్ ఫుడ్ అస్సలు తినరని, కూల్ డ్రింక్స్ వంటి వాటికి దూరంగా ఉంటారని స్పష్టం చేశారు. కోహ్లీ దాదాపు 10 ఏళ్లుగా బటర్ చికెన్ తినలేదని అనుష్క చెప్పుకొచ్చారు. ఇక కోహ్లీ నిద్రకు కూడా తగిన ప్రాధానత్య ఇస్తారని తెలిపారు. నిద్ర విషయంలో అస్సలు రాజీపడరని చెప్పారు. దాదాపు ఎనిమిది గంటలపాటు ప్రశాంతంగా నిద్రపోతారని వివరించారు. మంచి నిద్రతో తగిన విశ్రాంతి పొందుతాడని అనుష్క తెలిపారు.





## ఢిల్లీలో మెరుగుపడిన గాలి నాణ్యత.. 165గా ఏక్యూఐ లెవల్స్

ఢిల్లీలో వాయు కాలుష్యం మెరుగుపడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 165గా నమోదైంది.ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 178, ఛాందినీ చౌక్ వద్ద 194, ఐటీవో ప్రాంతంలో 130, వాజీపూర్‌లో 152, ఓఖ్లా ఫేజ్-2 వద్ద 147, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 145, పట్పర్గంజ్‌లో 164, ఆయా నగర్‌లో 107, లోధి రోడ్డులో 128, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 3 వద్ద 162, పంజాబీ భాగ్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 152గా నమోదైంది. అదే సమయంలో కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఆర్కేపురంలో 204, ముంద్కాలో 222, షాదీపూర్‌లో 249, నెహ్రూ నగర్‌లో 247, జహన్‌గిర్‌పురిలో 206గా గాలి నాణ్యత సూచీ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.



## కొనసాగుతున్న టీచర్ ఎమ్మెల్సీ బైఎలక్షన్ పోలింగ్

ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ బైఎలక్షన్ పోలింగ్ కొనసాగుతోంది. యూటీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఈ ఎన్నిక జరుగుతోంది. 116 పోలింగ్ కేంద్రాల్లో 16,737 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సా.4 వరకు పోలింగ్‌కు అవకాశం ఉంది. ఐదుగురు అభ్యర్థులు నారాయణరావు, దీపక్ పులుగు, నాగేశ్వరరావు, వెంకటలక్ష్మి, బొర్రా గోపీమూర్తి పోటీలో ఉన్నారు.

## ప్రపంచంలో మొదట అంతమయ్యేది ఆ దేశమేనా?

దక్షిణ కొరియాలో జననాల రేటు మరీ క్షీణించిపోయింది. ప్రస్తుతం ఆ దేశంలో బర్త్ రేటు 0.72 శాతానికి పడిపోయింది. దీంతో జననాల రేటు కన్నా మరణాల రేటు ఎక్కువై జనాభా వేగంగా తగ్గిపోతోంది. ఆ దేశంలోని మహిళలు పెళ్లిళ్లు లేటుగా చేసుకుంటుండడంతో పునరుత్పత్తి సామర్థ్యం పడిపోయింది. పరిస్థితి ఇలాగే ఉంటే ఐదున్నర కోట్ల జనాభా కోటిన్నరకు పడిపోనుంది. మరో వందేళ్లలో జనాభా పూర్తిగా తగ్గిపోయి ఆ దేశమే కనుమరుగయ్యే ప్రమాదం ఉంది.



## జరా యాస్మిన్ బోల్డ్ ఫొటోస్

జరా యాస్మిన్ తన తాజా బోల్డ్ ఫోటోషూట్ యొక్క చిత్రాలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది, ఇందులో ఆమె 2 జరా యాస్మిన్ నటి కావాలని కోరుకుంటుంది. ఆమె చాలా బోల్డ్ ఫోటోషూట్‌లు కూడా చేసింది. ఆమె నటించడానికి చాలా ఉత్సాహంగా ఉంది, జారా యాస్మిన్ తన హాట్ మరియు బోల్డ్ చిత్రాలు మరియు వీడియోలను తరచుగా షేర్ చేస్తూ ఉంటుంది.





## ట్రంప్ రాకతో దూసుకుపోతున్న క్రిప్టోకరెన్సీ

### 'వైల్డ్ ఫైర్' మూడ్‌లో బిట్‌కాయిన్

క్రిప్టో కరెన్సీ రారాజు బిట్‌కాయిన్ 'వైల్డ్ ఫైర్' మూడ్‌లో ఉంది. చరిత్రలో తొలిసారి లక్ష డాలర్ల మార్కును అందుకుంది. క్రితం రోజుతో పోలిస్తే 7.89% పెరిగి భారత కరెన్సీ ప్రకారం రూ.88.50లక్షల వద్ద ట్రేడవుతోంది. ఇక మార్కెట్ డామినెన్స్ 55.07%గా ఉంది. మూమెంటమ్ ఇలాగే కొనసాగితే $1.10 లక్షలకు చేరుకోవడం ఖాయమేనని విశ్లేషకులు అంటున్నారు. NOV 22న $99,800కు టచ్ చేసిన BTCకి లక్ష డాలర్ల వద్ద రెసిస్టెన్సీ ఎదురైంది.క్రిప్టో కరెన్సీకి పూర్తి మద్దతు ప్రకటించిన డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోక ముందే ఇంత భారీగా పెరుగుదల నమోదు చేసుకున్న బిట్ కాయిన్, జనవరిలో ఆయన అధ్యక్ష బాధ్యతలు చేపట్టే సమయానికి 1.25 లక్షల డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది జూలై చివర్లో, డొనాల్డ్ ట్రంప్ నాష్‌విల్లే బిట్‌కాయిన్ కాన్ఫరెన్స్‌కు చేరుకున్నప్పుడు ప్రపంచానికి ఓ సందేశం ఇచ్చారు. తాను అధికారంలోకి రాగానే అమెరికాను ప్రపంచానికి క్రిప్టో రాజధానిగా మారుస్తానని చెప్పారు. ఆ ఒక్క రోజే బిట్‌కాయిన్ ధరలో 4 శాతం కంటే ఎక్కువ పెరుగి ధర 67 వేల డాలర్లకు చేరుకుంది. నవంబర్ మొదటి వారంలో అమెరికన్ ఎన్నికల ఫలితాలు వస్తున్నప్పుడు, బిట్‌కాయిన్ ధర 67 నుండి 68 వేల డాలర్ల మధ్య ఉంది. అయితే ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ ధర ఇంత త్వరగా లక్ష డాలర్లు దాటుతుందని నాష్‌విల్లే సదస్సులోగానీ, అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన తర్వాత గానీ ఊహించలేదు. నవంబర్ 5 నుండి బిట్‌కాయిన్ ధర 50 శాతానికి పైగా పెరిగింది. ఏడాది క్రితం నాటి ధరతో పోల్చితే.. బిట్‌కాయిన్‌లో ఇన్వెస్ట్ చేసినవారు 145 శాతానికి పైగా సంపాదించారు.

## నేడే సీఎంగా ప్రమాణం.. సిద్ధి వినాయక ఆలయంలో ఫడ్నవీస్ ప్రత్యేక పూజలు

మహారాష్ట్రలో పది రోజుల ఉత్కంఠకు తెరపడింది. కొత్త ముఖ్యమంత్రిగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ పేరు ఖరారైన విషయం తెలిసిందే. ఇవాళ సాయంత్రం 5:30 గంటలకు ఫడ్నవీస్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ముంబైలోని సిద్ధి వినాయక ఆలయాన్ని ఫడ్నవీస్ సందర్శించారు. గురువారం ఉదయం ఆలయానికి చేరుకున్న ఫడ్నవీస్‌కు అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ఫడ్నవీస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం పండితులు శేష వస్త్రంతో ఆయన్ని సత్కరించారు. స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. కాగా, బుధవారం విధాన్ భవన్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు ఫడ్నవీస్‌ను బీజేపీ ఎల్పీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కానున్నారని, మహారాష్ట్రలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతున్నట్టు బీజేపీ పరిశీలకులు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, విజయ్ రూపాని ప్రకటించారు. దీంతో ఫడ్నవీస్, ఏక్‌నాథ్ సిండే, అజిత్ పవార్ నేతృత్వంలోని మహాయుతి ప్రతినిధి బృందం బుధవారం సాయంత్రం గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరింది. గురువారం సాయంత్రం 5.30 గంటలకు దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు.

### ఉప ముఖ్యమంత్రులుగా షిండే, పవార్

ఫడ్నవీస్‌తో పాటు ఉప ముఖ్యమంత్రులుగా శివసేన నేత, మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఉప ముఖ్యమంత్రి పదవి తీసుకునేందుకు మొదట షిండే మొండికేశారు. ఆయనను డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించాల్సిందిగా బీజేపీ అధిష్ఠానం, ఫడ్నవీస్ పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఆయన స్పందించలేదు. చివరకు బుధవారం సాయంత్రం అంగీకరించిన షిండే.. ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని ప్రకటించారు.

